నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఆదిలాబాద్
మంచిర్యాల
నిర్మల్ - కొమరం భీం
ఆసిఫాబాద్
శుక్రవారం 21 నవంబర్ 2025 పేజీలు 07








### సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ

# పకడ్బందీగా చేపట్టాలి

## - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని



**ఆసిఫాబాద్ సూర్య మేజర్ న్యూస్ :**

సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి జి పి శివధర్ రెడ్డి, ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్.పి.లు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు,ఎన్నికల సిబ్బంది,రిజర్వేషన్ల ప్రక్రియ,శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా సమర్ధవంతంగా నిర్వహించాలని తెలిపారు.

మిగితా...2లో

### పంటల కొనుగోళ్లు

# పకడ్బందీగా సాగాలి

## - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

2లో



### ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే

# కఠిన చర్యలు

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ మండలం తాళ్లపల్లి సమీపంలో గల గోదావరి నది తీరం వద్ద సాండ్ రీచ్ ను నస్పూర్ మండల తహసీల్దార్ సంతోష్ తో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్థం ఇసుక రీచ్ లను ఏర్పాటు చేసి నిబంధనల ప్రకారం ఆన్ లైన్ లో ఇసుక బుక్ చేసుకున్న వినియోగదారులకు రవాణా చేస్తుందని తెలిపారు. నిరుపేదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో లబ్ధిదారులకు ఇంటి నిర్మాణం కోసం ఇసుకను ఉచితంగా అందిస్తుందని, ప్రభుత్వ అభివృద్ధి పనులకు రీచ్ ల ద్వారా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ రవాణా జరగకుండా సంబంధిత శాఖల అధికారులు పర్యవేక్షించాలని, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇసుక రీచ్ కు రాకపోకల కొరకు అవసరమైన తాత్కాలిక దారి ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.



మిగితా..2లో

### స్థానిక సంస్థ ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించాలి

### - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**మంచిర్యాల బ్యూరో,సూర్య మేజర్ న్యూస్ :**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను సమర్ధవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని అన్నారు. గురువారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర డి.జి.పి. శివధర్ రెడ్డి, ఇతర ఎన్నికల సంఘం అధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు - కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, అదనపు కలెక్టర్లు, పంచాయతీ అధికారులతో సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ, ఓటరు జాబితా అభ్యంతరాలు, పోలింగ్ కేంద్రాలు, రిజర్వేషన్ల ప్రక్రియ, శాంతిభద్రతల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ ప్రశాంత వాతావరణంలో సమర్ధవంతంగా నిర్వహించాలని, ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఎన్నికలను 3 విడతలలో నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణ రూపొందించాలని తెలిపారు. ఎన్నికల సమయంలో రాష్ట్ర, జిల్లా స్థాయిలో ఎన్నికల ప్రవర్తన నియమావళి సమర్థవంతంగా అమలు చేయాలని, ఎన్నికల పరిశీలకులకు శిక్షణ అందించడం జరుగుతుందని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే ఎన్నికల నిర్వహణ కమిటీ సభ్యుల జాబితా సమర్పించాలని తెలిపారు. 2011 ఎన్నికల జాబితా ప్రకారం షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, 2024 ఎస్ ఈ ఈ ఈ పి సి సర్వే ప్రకారం వెనుకబడిన తరగతులకు రిజర్వేషన్లు కేటాయించడం జరుగుతుందని తెలిపారు.



జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ జిల్లాలో 306 గ్రామపంచాయతీలు, 2 వేల 680 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల ప్రకారం ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అవసరమయ్యే సిబ్బంది, ఎన్నికల సామాగ్రిని సమకూర్చేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గణపతి, ఎన్నికల విభాగం అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

### చిన్నారుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా రిమ్స్

# నుంచే అన్ని అవసరమైన వైద్య సేవలు

## - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్ ,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న చిన్నారుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా రిమ్స్ నుంచే అన్ని అవసరమైన వైద్య సేవలు




అందించేలా సమర్ధమైన ప్రణాళికలు రూపొందించాలని జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా అధికారులను ఆదేశించారు.

( మిగితా...2లో )

# సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి - రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని

**మొదటి పేజీ తరువాయి...**

జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వెంకటేష్ ధోత్రే, ఎస్. పి. కాంతిలాల్ సుభాష్ పాటిల్, అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, ఎం. డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శుద్ధ శుక్లా, అదనపు ఎస్. పి. చిత్తరంజన్, ఆసిఫాబాద్ రాజస్వ మండలాధికారి లోకేశ్వర్ రావులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 335 గ్రామపంచాయతీలు, 2 వేల 874 వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికల నిర్వహణ కొరకు పూర్తిస్థాయి చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాష్ట్ర




ఎన్నికల కమిషన్ డెడికేషన్ కమిటీ నిబంధనల ప్రకారం రిజర్వేషన్ల ప్రక్రియ చేపడతామని, స్థానిక సంస్థల నిర్వహణకు ఎన్నికలలో అవసరమయ్యే సిబ్బందికి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఓటర్ల జాబితా పై అభ్యంతరాలు ఈ నెల 23వ తేదీ వరకు స్వీకరిస్తున్నామని, సమస్యాత్మక, అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఎన్నికలలో అవసరమైన బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి సిద్ధంగా ఉంచామని, రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసే నిబంధనల ప్రకారం జిల్లాలో ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి గౌడ్, జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి లక్ష్మీనారాయణ, డిప్యూటీ కలెక్టర్ జాస్తిన్ జోల్, జిల్లా ఆడిట్ అధికారి రాజేశ్వర్, డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, సంబంధిత శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పంటల కొనుగోళ్లు పకడ్బందీగా సాగాలి

### - జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో పంటల కొనుగోలు ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్




సమావేశ మందిరంలో పంటల కొనుగోలు ప్రక్రియపై సంబంధిత శాఖల అధికారులతో ఆమె సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో వరి,సోయా,పత్తి,మొక్కజొన్న పంటల కొనుగోలు కేంద్రాలను ఇప్పటికే ప్రారంభించి కొనుగోళ్లు కొనసాగుతున్నాయని తెలిపారు. ఇప్పటివరకు 14,760.56 క్వింటాళ్ల వరి ధాన్యం, 5,746 క్వింటాళ్ల సోయా, 7,715 క్వింటాళ్ల మొక్కజొన్న, 66,140 క్వింటాళ్ల పత్తి పంటను కొనుగోలు చేసినట్లు వెల్లడించారు. రైతులు పండించిన పంటను ప్రభుత్వం పూర్తిగా కొనుగోలు చేస్తుందని భరోసా ఇచ్చారు. తగు తేమ శాతం వచ్చిన తరువాతే రైతులు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించాలని సూచించారు. ప్రభుత్వం సీసీఐ ద్వారా ఎకరానికి 7 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేస్తుందని తెలిపారు. 7 క్వింటాళ్లకు మించి దిగుబడి వచ్చిన రైతులు తమ వివరాలను మండల వ్యవసాయ అధికారుల ద్వారా నమోదు చేయించి, పంట ఉత్పత్తి పరిశీలన చేపట్టించుకోవాలన్నారు. ఆ వివరాలను కొనుగోలు కేంద్రాలకు అధికారులు అందజేస్తారని పేర్కొన్నారు. జిల్లాలో మొత్తం 351 వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. కేంద్రాలకు వచ్చిన ధాన్యానికి వంద శాతం ట్యాబ్ ఎంట్రీలు పూర్తిచేయాలని, ప్రతీ కేంద్రంలో ప్యాడి క్లీనర్లను ఉపయోగించాలని సూచించారు. కేంద్రాల నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలు కచ్చితంగా పాటించాలని, నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పంటల కొనుగోలులో రైతులకు ఎక్కడా అసౌకర్యం కలగకుండా అన్ని కేంద్రాల్లో అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. పత్తి రైతుల సౌకర్యార్థం 1800 599 5779 టోల్ ఫ్రీ నెంబరు, 88972 81111 వాట్సాప్ నెంబర్లు ప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కిషోర్ కుమార్, పౌర సరఫరాల అధికారి రాజేందర్, జిల్లా పౌర సరఫరాల మేనేజర్ సుధాకర్, వ్యవసాయ శాఖ అధికారి అంజి ప్రసాద్, మార్కెటింగ్ అధికారి గజానంద్‌తో పాటు సిసిఐ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మొదటి పేజీ తరువాయి..**

అనంతరం జిల్లాలోని హాజీపూర్ మండలం ముల్కల్ల సమీపంలోని ఇసుక రీచ్ ప్రాంతాన్ని హాజీపూర్ మండల తహసీల్దార్ శ్రీనివాస్ రావు దేశ్ పాండే తో కలిసి సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. మండలంలోని గుడిపేట, నంనూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. ప్రభుత్వం రైతుల వద్ద నుండి నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుండి నాణ్యమైన ధాన్యాన్ని కొనుగోలు చేసేలా కేంద్రాల నిర్వహకులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. వరి ధాన్యం విక్రయించేందుకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతుల సౌకర్యం త్రాగునీరు, నీడ మౌలిక వసతులు కల్పించడంతో పాటు గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు,ప్యాడి క్లీనర్లు ఇతర సదుపాయాలు సమకూర్చడం జరిగిందని,రైతులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా కొనుగోలు ప్రక్రియ చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## లారీ బోల్తా.. ఒకరు మృతి, ముగ్గురికి తీవ్ర గాయాలు

**ఇచ్చోడ, సూర్య మేజర్ న్యూస్**

బొగ్గు లోడ్‌తో వెళ్తున్న లారీ అదుపు తప్పి బోల్తాపడడంతో ఒకరు మృతిచెందగా ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు ఇలా ఉన్నాయి. ఆదిలాబాద్ జిల్లా ఇచ్చోడ మండల కేంద్రం గుండా వెళ్లే జాతీయ రహదారి 44 ,అయ్యప్ప ఆలయం సమీప గురువారం తెల్లవారుజామున బొగ్గు



లోడ్ తో, చంద్రాపూర్ నుండి నాందేడ్ వెళ్తున్న లారీ బోల్తా పడడంతో ఒకరు మృతి చెందారు. ముగ్గురికి తీవ్ర గాయాలు కాగా పోలీసులు చికిత్స కోసం రిమ్స్‌కు తరలించారు. ఈ ఘటనకు సంబంధించి ఇంకా పూర్తి వివరాలు తెలియవలసి ఉంది. ఇచ్చోడ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## అత్యాశకు పోయి సైబర్ మోసానికి బలి కావొద్దు

### -సీఐ నరేష్ కుమార్

**మంచిర్యాల టౌన్, నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్:**

షీ టీమ్స్ మహిళా భద్రతకు ఆపన్నహస్తమని, అత్యాశకు పోయి సైబర్ మోసానికి బలి కావొద్దు అని మహిళా పోలీస్ స్టేషన్ సీఐ నరేష్ కుమార్ అన్నారు. గురువారం అల్ఫోర్స్ స్మార్ట్ స్కూల్‌లో షీటీమ్స్ ఎస్సై హైమా,పాఠశాల నిర్వాహకులతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా



సిఐ నరేష్ మాట్లాడుతూ సమాజంలో మహిళల భద్రత చాలా కీలకమైనదని అన్నారు. మహిళల భద్రత వలన దేశంలో అభివృద్ధి చోటు చేసుకుంటుందని అన్నారు. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్, డ్రగ్స్, చెడు అలవాట్లకు అబ్బాయిలు దూరంగా ఉండాలని సూచించారు. అమ్మాయిల జోలికి వెళ్తే ఏ రకమైన చట్టపరమైన చర్యలు తీసుకోబడుతాయానీ తెలిపారు. పబ్లిక్ ప్లేసులు, పాఠశాలలు, కళాశాలలు, బస్ స్టేషన్లు, సినిమా థియేటర్లు, మార్కెట్లలో గస్తీ, మొబైల్ పెట్రోలింగ్‌తో పాటు, సోషల్ మీడియా ద్వారా వచ్చే ఫిర్యాదులను వెంటనే స్పందించి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు,విద్యార్థులు భయపడకుండా, ఎలాంటి సంకోచం లేకుండా డయల్ 100, షీ టీమ్స్ వాట్సాప్ నంబర్ నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. అలాగే అత్యాశకు పోయి సైబర్ క్రైమ్,ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ జోలికి పోకుండా ఉండాలని అన్నారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే,బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. షి టీమ్ ల వలన సమాజంలో శాంతిభద్రతల సమస్య చాలా తక్కువ అయినదని తెలిపారు. ప్రధానంగా మహిళలకు భరోసా కల్పించడమే కాకుండా, వారికి రక్షణ కనిపించడంలో కీలకంగా వ్యవహరిస్తూన షీ టీమ్ అభివృద్ధి పదాన్ని పయనింపచేస్తుందని అన్నారు. ప్రతి ఒక్కరు షీటీం బలోపేతంకు చేయూతనివ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పోలీస్ స్టేషన్ సిబ్బంది,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## చిన్నారుల తల్లిదండ్రులపై ఆర్థిక భారం పడకుండా రిమ్స్ నుంచే అన్ని అవసరమైన వైద్య సేవలు

### - జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**మొదటి పేజీ తరువాయి...**

గురువారం జిల్లా కేంద్రంలోని రిమ్స్ ఆసుపత్రిలో అపోలో, ఆర్‌బీఎస్‌కే ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చిన్నారుల ఉచిత గుండె జబ్బుల వైద్య శిబిరాన్ని కలెక్టర్ సందర్శించారు. రిమ్స్‌లోని డీఈఐసి కేంద్రంలో హైదరాబాద్ అపోలో కార్డియాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన పీడియాట్రిక్ కార్డియాలజీ శిబిరానికి ఉమ్మడి జిల్లా నుంచి సుమారు 150 మంది చిన్నారులు హాజరయ్యారు. వైద్యులు వారికి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి శస్త్రచికిత్సల నిమిత్తం హైదరాబాద్‌కు రావాలని సూచించారు. ఒక చిన్నారి తల్లి హైదరాబాద్‌లో పరీక్షలు చేయించుకుంటున్నట్లు తెలుసుకున్న కలెక్టర్, రిమ్స్‌లోనే అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయని, వాటిని ఇక్కడే వినియోగించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పేద కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గించేలా రిమ్స్‌లోనే వైద్య చికిత్సలు అందించాలని అన్నారు. వైద్య పరీక్షలు, మందులు, స్కానింగ్, 2డీ ఈకో వంటి సేవలు రిమ్స్‌లోనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు చేపట్టాలని స్పష్టం చేశారు. పేదలకు నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించేందుకు అపోలో ఆసుపత్రి ముందుకు రావడం అభినందనీయమని పేర్కొన్నారు. మందులు, స్కానింగ్ తదితర పరీక్షల కోసం పేదలపై భారం తగ్గేలా ప్రణాళికలు రూపొందించి, రవాణా ఖర్చులు మాత్రమే అయ్యే విధంగా హైదరాబాద్‌కు పంపేలా వ్యవస్థను రూపొందించాలని రిమ్స్ డైరెక్టర్‌కు సూచించారు. అవసరమైతే ఆసుపత్రి యాజమాన్యానికి లేఖ రాసి, రిమ్స్‌లోనే పూర్తిస్థాయి పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రిమ్స్ డైరెక్టర్ జైసింగ్ రాథోడ్, డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్, వైద్యులు వై.సి. శ్రీనివాస్, సమీయుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలి

## - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్








**మంచిర్యాల,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా వ్యవసాయ అధికారి సురేఖ, జిల్లా ఉద్యానవన పట్టు పరిశ్రమ అధికారి అనిత, జిల్లా పౌర సరఫరాల అధికారి బ్రహ్మారావు, జిల్లా సహకార అధికారి తో కలిసి డివిజనల్ వ్యవసాయ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, ఉద్యానవన అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు, ఉద్యానవన విస్తరణ అధికారులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ప్రతినిధులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణాన్ని పెంపొందించేందుకు అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. ఆయిల్ పామ్ పంట సాగుతో కలిగే లబ్ధిపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో 2 వేల ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పామ్ పంట సాగు లక్ష్యం కాగా ఇప్పటి వరకు 438 ఎకరాలలో సాగు జరుగుతుందని, సంబంధిత అధికారులు సమన్వయంతో కృషి చేసి మిగతా లక్ష్యాన్ని సాధించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆయిల్ పామ్ సాగులో ఆదాయం అధికంగా ఉంటుందని, ఈ విషయంపై రైతులకు వివరించి పంట సాగు చేసేలా ప్రోత్సహించాలని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి రైతుల వద్ద నుండి వరి ధాన్యం, పత్తి కొనుగోలు చేసి మద్దతు ధర చెల్లిస్తుందని తెలిపారు. ఈ క్రమంలో రైతుల వద్ద నుండి తేమ శాతం, ఇతర నిబంధనల ప్రకారం నాణ్యమైన పంట ఉత్పత్తులను కొనుగోలు చేసేలా అధికారులు కొనుగోలు కేంద్రాల నిర్వహకుల సమన్వయంతో పర్యవేక్షించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సౌకర్యాలు కల్పించాలని, గోనె సంచులు, టార్పాలిన్లు, తూకం యంత్రాలు, తేమ యంత్రాలు ఇతర సదుపాయాలను సమకూర్చి కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రైతులు వరి ధాన్యాన్ని నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చిన తరువాత వారికి టోకెన్లు జారీ చేయాలని తెలిపారు. ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం అనేక చర్యలను చేపడుతుందని, ఈ క్రమంలో రైతుల వద్ద నుండి పంట ఉత్పత్తులను సకాలంలో కొనుగోలు చేసి చెల్లింపులు చేసేలా అధికారులు కృషి చేయాలని తెలిపారు. అనంతరం కేంద్ర జలశక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి 6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకొచ్చినందుకుగాను జిల్లా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు ఘన స్వాగతం

**నిర్మల్,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్ :** ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో ఈ నెల 18వ తేదీన జరిగిన కార్యక్రమంలో కేంద్ర జలశక్తి మంత్రి సి.ఆర్. పాటిల్ చేతుల మీదుగా ప్రతిష్టాత్మక "జల సంచయ్ - జన భాగీదారి" అవార్డును స్వీకరించి గురువారం కలెక్టరేట్ కు వచ్చిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌కు కార్యాలయం ప్రధాన గేటు వద్ద



అధికారులు పూలమాలలు, బ్యాండ్ మేళాలతో ఘన స్వాగతం పలికారు. పలువురు అధికారులు కలెక్టర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దీంతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జాతీయ స్థాయి జల అవార్డుల్లో భాగంగా దక్షిణాది రాష్ట్రాల విభాగంలో నిర్మల్ జిల్లా రెండవ స్థానంలో నిలవడం గర్వకారణమని అన్నారు. జిల్లాకు కోటి రూపాయల రివార్డు లభించడం విశేషమని తెలిపారు. అధికారుల సమిష్టి కృషి, ప్రజల విలువైన భాగస్వామ్యంతోనే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో మరింత ఉత్సాహంతో పని చేసి, జిల్లాకు మరిన్ని ప్రతిష్టాత్మక అవార్డులు సాధించేందుకు కృషి చేయాలని అధికారులకు పిలుపునిచ్చారు. జిల్లాకు ఇంతటి ప్రతిష్టాత్మక అవార్డు రావడంతో సర్వత్రా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, జిల్లా ఎస్పీ జానకి షర్మిలతో పాటు అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్, ఆర్డీఓ రత్న కళ్యాణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఉద్యోగులు, సిబ్బంది కలెక్టర్‌ను కలిసి పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా గ్రంథాలయ వారోత్సవాలు

**మంచిర్యాల,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్** గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో వారం రోజుల నుండి వివిధ రకాల కార్యక్రమాలు చేపట్టడం




జరిగింది. అదేవిధంగా వివిధ పోటీలు నిర్వహించడం జరిగిందని, పోటీలలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు యువతీ యువకులకు గురువారం ముగింపు వేడుకల సందర్భంగా సర్టిఫికెట్స్ మరియు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ శంకర్, జిల్లా జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం నాయక్, మంచిర్యాల మున్సిపల్ కమిషనర్ సంపత్ పాల్గొన్నారు. డాక్టర్ శంకర్ ప్రసంగిస్తూ గ్రంథాలయాల అభివృద్ధికి ఎంతో మంది ఎన్నో రకాలుగా సహాయం చేశారని ఆ సహాయ సహకారాల వల్లనే ఈరోజు గ్రంథాలయం నుండి పాఠకులు ఎంతో మంది ఉన్నతమైన ఉద్యోగాలలో స్థిరపడుతున్నారని, ఇదే విధమైన స్ఫూర్తితో గ్రంథాలయ సిబ్బంది ఇంకా పనిచేయాలని అన్నారు. సాధించిన వారు గ్రంథాలయాలకు వారికి తోచిన విధంగా సహాయం చేయాలని, గ్రంథాలయాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు, పురుషోత్తం నాయక్ మాట్లాడుతూ గ్రంథాలయాల అభివృద్ధికి తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఎన్నో కార్యక్రమాలలో మన జిల్లాలో ప్రత్యేకమైన చర్యలు తీసుకోవడం జరిగిందని తద్వారా వందలాది మంది ఉద్యోగాలు సాధించి స్థిరపడ్డారని అదేవిధంగా పాఠకులు కూడా మంచి ఉద్యోగాల్లో స్థిరపడడానికి అవకాశం ఉన్నదని, అంత గొప్ప పుస్తకాలు గ్రంథాలయంలో ఉన్నాయని అన్నారు. మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ జిల్లా గ్రంథాల అభివృద్ధికి మరియు పాఠకుల శ్రేయస్సు కొరకు అన్ని రకాల ఏర్పాట్లు గ్రంథాలయంలో ఉన్నాయని పాఠకులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వివిధ పోటీలలో విజేతలకు బహుమతులు మరియు ప్రశంస పత్రాలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ అడ్డిచెర్ల సాగర్, జిల్లా గ్రంథాలయ సిబ్బంది క్రితిన్ కుమార్, మురళి, రామారావు, సంపత్ కుమార్, చక్రవర్తి, సుమన్, బోనగిరి రాజిరెడ్డి, నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.



## గుంతల చింతలు తీర్చిన సివిల్ కాంట్రాక్టర్

**మందమర్రి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.** పట్టణంలోని పాలచెట్టు వద్ద ఏర్పడ్డ పెద్ద పెద్ద గుంతల వల్ల వాహన



దారులు పడుతున్న ఇబ్బందులను తొలగించేందుకు తన సొంత ఖర్చులతో మరమ్మతులు చేపట్టి ప్రజల చింతను తీర్చి మన్ననలు పొందాడు స్థానిక సివిల్ కాంట్రాక్టర్. స్థానిక పాలచెట్టు మూల మలుపు వద్ద పెద్దగా ఏర్పడ్డ గుంతల్లో వాహనాలు పడుతూ ప్రజలు ప్రమాదాలకు గురవుతున్నట్లు గ్రహించిన కెకె 5 సోలార్ ప్లాంట్ బొండాడ ఇంజనీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ లో పనిచేస్తున్న సివిల్ కాంట్రాక్టర్ రాయపు రెడ్డి శ్రీనివాస్ రావు సామాజిక సేవలో బాగంగా తన సొంత ఖర్చులతో సిమెంట్ కాంక్రీట్ లతో నాణ్యతతో గుంతలను పూడ్చి ప్రజల ఇక్కట్లను తొలగించాడు. దీంతో ఇన్నాళ్లు నరకం చూపిన ఈ రహదారిపై నిత్యం రాకపోకలు సాగించిన వేలాది మంది వాహనదారులు సాఫీగా, నిశ్చింతగా ప్రయాణిస్తున్నారు. గుంతల రహదారి నుండి ఉపశమనం కల్పించి ప్రయాణికుల కష్టాలు తొలగించి, పలువురికి ఆదర్శంగా నిలిచిన సివిల్ కాంట్రాక్టర్ రాయపు రెడ్డి శ్రీనివాస్ రావు పట్టణ ప్రజల మన్ననలు చూరగొన్నాడు.

## భూగర్భ పని స్థలాలు పరిశీలన

**కాసిపేట, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:** మందమరి ఏరియాలోని కాసిపేట 2 వ గనిని ఏరియా జనరల్ మేనేజర్ రవికుమార్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ భూ శంకరయ్య సందర్శించారు. అనంతరం గని ఇంచార్జ్ మేనేజర్ రవిశంకర్,సర్వే ఆఫీసర్ తిరుపతి తో కలిసి 3సిమ్, సౌత్ డిస్ట్రిక్ట్ భూగర్భ పని స్థలాలను పరిశీలించారు. రక్షిణతో కూడిన ఉత్పత్తి, ఉత్పాదకత గురించి సేఫ్టీ జీఎం తగు సూచనలు చేశారు. ఎస్ఓపి ప్రకారం పనులు చేయడం వల్ల ఎటువంటి ప్రమాదాలు జరగవని ఉద్యోగులకు తెలిపారు.



### జిల్లాకు జాతీయస్థాయి గుర్తింపు రావడంలో జిల్లా

## కలెక్టర్ కృషి అభినందనీయం

**మంచిర్యాల,నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :** కేంద్ర జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయస్థాయి



6వ జల పురస్కారాలలో భాగంగా మంచిర్యాల జిల్లాకు జాతీయస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పి. చంద్రయ్య, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్ రావు, షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ అధికారి చాతరాజుల దుర్గాప్రసాద్, జిల్లా సంక్షేమ అధికారి రౌఫ్ ఖాన్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు, ఎ.పి.ఓ.లు, ఉపాధి హామీ పథకం సిబ్బందితో కలిసి శాలువాతో సత్కరించి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జాతీయ స్థాయి పురస్కారాలలో మొదటి 3 స్థానాలలో మంచిర్యాల జిల్లా స్థానం సంపాదించి అవార్డుతో పాటు 2 కోట్ల రూపాయల నగదు పురస్కారాన్ని పొందింది.



# రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ఠ చర్యలు .. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్






**మంచిర్యాల,నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :** జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో డి.సి.పి. ఎ.భాస్కర్, బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్ లతో కలిసి పోలీస్, రెవెన్యూ, రవాణా, జాతీయ రహదారులు, రోడ్లు భవనాలు, విద్యుత్, పంచాయతీ రాజ్ శాఖల అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, సంబంధిత అధికారులతో రోడ్డు ప్రమాదాల నివారణపై రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణ పై పటిష్టమైన చర్యలు చేపట్టాలని తెలిపారు. మున్సిపల్ పరిధిలోని రోడ్లపై చెత్త, ఆటంకాలను వెంటనే తొలగించాలని, ట్రాఫిక్ పోలీసు విభాగం రోడ్లపై అనధికార వాహన నిలుపుదల, నిబంధనల ఉల్లంఘన పట్ల కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. రోడ్లపై తక్కువ ఎత్తు గల బీమ్‌లు, తక్కువ విజిబిలిటీ ఉన్న చోట్ల లైటింగ్ ఏర్పాటు చేయాలని, జాతీయ రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలలో జాగ్రత్త సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని తెలిపారు. రోడ్లపై అదుపు తప్పిన, ఓవర్ లోడెడ్ వాహనాలపై చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు సెల్లార్ స్థలాలు కేవలం పార్కింగ్ కోసం మాత్రమే ఉపయోగించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు రహదారుల మధ్య ఏర్పాటు చేసిన విద్యుత్ స్తంభాలను వెంటనే తొలగించాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో కేజ్ వీల్స్, ట్రాక్టర్ కేజ్ వీల్స్ వినియోగాన్ని నిలిపి వేసేందుకు అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని, జిల్లా వ్యాప్తంగా వేగ పరిమితి బోర్డులు, హెచ్చరిక బోర్డులు, జాగ్రత్త సూచనలు ఏర్పాటు చేయాలని సూచించారు. కూరగాయల వ్యాపారులు రోడ్లపై విక్రయాలు చేయకుండా ప్రత్యేక మార్కెట్ స్థలాన్ని గుర్తించి ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్లను ఆదేశించారు. ప్రతి మండల, గ్రామాల పరిధిలో రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, విద్యార్థులు, డ్రైవర్లు, ప్రజలను రోడ్డు భద్రత నియమాలపై చైతన్య పరచాలని తెలిపారు. తరచుగా ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణ దిశగా జాగ్రత్త సూచికలు, బోర్డులు, వేగనిరోధకాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని, కల్వర్టుల వద్ద షోల్డర్, రేడియంతో సూచికలు ఏర్పాటు చేయాలని తెలిపారు. రహదారులపై సంచరించే పశువులను గోశాలలకు తరలించేందుకు మున్సిపల్ అధికారులు పోలీసు శాఖ సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు. డి.సి.పి. మాట్లాడుతూ ప్రస్తుతం చలి కాలం అయినందున పొగమంచు దృష్ట్యా వాహనదారులు నిర్ణీత వేగంలో వాహనాలను నడపాలని, ట్రాఫిక్ నియమాలను పాటించాలని తెలిపారు. రోడ్డు భద్రత కమిటీ ఆధ్వర్యంలో "అరైవ్ – అలైవ్" నినాదంతో ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## అంతుచిక్కని వ్యాధితో కన్నెపల్లి మండలంలో 50 గొర్రెలు మృతి

- రూ.,, 6 లక్షల ఆస్తి నష్టం.
- ఘటన స్థలాన్ని పరిశీలించిన పశు సంవర్ధక శాఖ ఇంచార్జీ జేడీ ఈర్ల శంకర్.
- ఆదిలాబాద్ ల్యాబ్ కు శాంపిల్స్.




**బెల్లంపల్లి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి రెవెన్యూ డివిజన్ పరిధిలోని కన్నెపల్లి మండలం నాయకునిపేట గ్రామ పంచాయతీలోని కురుమ గూడెం గ్రామంలో గురువారం అంతుచిక్కని వ్యాధితో 50 గొర్రెలు మృతి చెందాయి. ఘటన స్థలాన్ని జిల్లా పశు సంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ ఈర్ల శంకర్ మండల పశువైద్యాధికారి డాక్టర్ సీ హెచ్ శ్వేతలు పరిశీలించారు. చనిపోయిన గొర్రెలు రైతు పెద్దాల్ల వీరమళ్ళు కు చెందినవిగా గుర్తించారు. వివరాల్లోకి వెళితే వీరమల్లు తన గొర్రెలను రోజువారీ గానే రోజువారీ గానే అడవికి బుధవారం తీసుకువెళ్లగా మేత తిని అక్కడే ఉన్నాయి. గురువారం తెల్లవారు సమయానికి చూసేసరికి 50 గొర్రెలు మృతి చెంది ఉన్నాయని రైతు తెలిపారు. ఈ సంఘటనతో దాదాపు 5 లక్షలకు పైగా నష్టం వాటిల్లిందని కన్నీరు మున్నీరుగా విలపించారు. ఏదో అంతుచిక్కని వ్యాధి సోకిందని నురుసులు కక్కుతూ కుప్పకూలి పోయి గొర్రెలు మృతి చెందినట్లు తెలిపారు. ఇలాంటి ఘటన ఎప్పుడు జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనకు బతుకు దెరువుగా ఉన్న గొర్రెలు చనిపోవడంతో తమకు తీరని నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంచార్జీ జేడీ ఈర్ల శంకర్ మాట్లాడుతూ కురుమ పల్లి గ్రామంలో మేతకు వెళ్లిన గొర్రెలు ఏదో అంతు చిక్కని వ్యాధితోనే మృతి చెంది ఉంటాయని భావిస్తున్నట్లు తెలిపారు. గొర్రెల కాలేబరాల నుంచి షాంపిల్స్ సేకరించి ఆదిలాబాద్ లోని పశుసంవర్ధక శాఖ ల్యాబో రేటరీకి పంపినట్లు తెలిపారు. ఒకటి రెండు రోజుల్లో కారణాలు వెల్లడవుతాయని పేర్కొన్నారు. ఈ మేరకు గొర్రెలకు స్థానిక వైద్యులు పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నష్టపరిహారం విషయమై ప్రభుత్వానికి నివేదించనున్నట్లు ఆయన వెల్లడించారు.

## విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి ... ఎస్ ఐ పురుషోత్తం

**ఇచ్చోడ, సూర్య మేజర్ న్యూస్ :** విద్యార్థులు, యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, ఇచ్చోడ పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ పురుషోత్తం అన్నారు. గురువారం ఎన్ ఎస్ ఎస్ ఆధ్వర్యంలో అవంతి జూనియర్ కళాశాలలో విద్యార్థిని, విద్యార్థులకు ముఖ్య




అతిథి పాల్గొన్న ఎస్ఐ పురుషోత్తం ప్రసంగించారు. మత్తు పదార్థాలకి దూరంగా ఉండాలని, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బలే సంటన్న ,ఎన్ ఎస్ ఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ శ్రీనివాస్,సీనియర్ అధ్యాపకులు వెంకట్ రావ్‌తో పాటు కళాశాల అధ్యాపకులు సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మత సామరస్యానికీ ప్రతీకగా నిలిచిన షేక్ అలీ -అయ్యప్ప స్వాములకు భిక్ష ఏర్పాటు -అయ్యప్ప స్వాములపై తన భక్తిని చాటుకున్న అలీ -గత ఆరు సంవత్సరాలుగా అయ్యప్ప స్వాములకు బిక్ష.



**బోథ్,నవంబర్ 20.సూర్య మేజర్ న్యూస్:** మతసామరస్యానికి మన దేశంలో కొదవలేదు. ప్రపంచంలోనే మన దేశం సమైక్యతకు ప్రతిరూపంగా నిలుస్తుంది. అన్ని పండుగలను కుల మతాలకతీతంగా సామరస్య పూర్వకంగా కలిసిమెలిసి జరుపుకుంటారు. ఈ క్రమంలోనే బోథ్ మండలంలోని దన్నూరు బి గ్రామానికి చెందిన దూదేకుల కులస్తుడు షేక్ అలీ గురువారం అయ్యప్ప స్వాములకు అన్నదానం చేసి తన సమాఖ్య స్ఫూర్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ రంజాన్ పండుగను ఎంత పవిత్రంగా కఠోర ఉపవాసాలతో జరుపుకుంటాము అలాగే అయ్యప్ప స్వాములు నెల రోజులపాటు కఠిన నియమాలతో అంతే గొప్పగా స్వామి పై తన భక్తిని చాటుకుంటున్నారని పేర్కొన్నారు. ఎటువంటి భేదభావ్యం లేకుండా అన్ని పండుగలను కుల మతాలకతీతంగా ఐక్యమత్యంతో కలిసి జరుపుకోవాలని తెలిపారు. ముఖ్యంగా అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం తనకు ఎంతో ఆత్మ సంతృప్తిని ఇచ్చిందని తెలిపారు. ఆ స్వామి ఆశీస్సులతో సమాజం సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో గురు స్వామి బద్దం రమణారెడ్డి, అరుణ్ రెడ్డి, సందీప్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, విజయ్ రెడ్డి, జైపాల్ రెడ్డి,అమరేందర్ రెడ్డి, సంతోష్, రమేష్, భోజన్న, స్నేహిత్ రెడ్డి పురుషోత్తం, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

## నావికాదళ మాజీ అధికారి రవీందర్ చౌహాన్‌కు ఆత్రం సుగుణక్క ఘన సన్మానం

**ఉట్నూర్ సూర్య మేజర్ న్యూస్:** దేశ రక్షణలో 38 సంవత్సరాల పాటు అంకితభావంతో పనిచేసి ఇటీవల పదవీ విరమణ పొందిన నావికాదళ మాజీ అధికారి రవీందర్ చౌహాన్‌ను ఉట్నూర్ మండల కేంద్రంలోని ఆయన నివాసంలో టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణక్క గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సుగుణక్క మాట్లాడుతూ..దేశ సరిహద్దులు, సముద్ర మార్గాల భద్రత కోసం ఎంతోకాలం నిబద్ధతతో పనిచేసిన రవీందర్ చౌహాన్ సేవలు ప్రశంసనీయమని అన్నారు. కుటుంబాన్ని, గ్రామాన్ని దూరంగా ఉంచుకుని దేశం కోసం 38 ఏళ్లపాటు పనిచేయడం ఆయన ధైర్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. మన ప్రాంతం నుండి ఇలాంటి పెద్దస్థాయి పదవులు చేరుకోవడం యువతకు ప్రేరణ...చిన్న స్థాయి నుంచి ప్రారంభించి క్రమంగా సీఐ స్థాయి వరకు ఎదగడం కష్టపడి పనిచేస్తే ఏదైనా సాధ్యమని నిరూపిస్తుందని అన్నారు. దేశానికి సేవ చేసిన వ్యక్తిని



సన్మానించడం తమ బాధ్యతగా భావిస్తున్నానని సుగుణక్క పేర్కొన్నారు. సన్మాన కార్యక్రమంలో లాల్ షా, తిరుపతి,తిత్రే గోవింద్, ప్రశాంత్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

## .... జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

ప్రభుత్వ ఆసుపత్రులు, సామాజిక, ప్రాథమిక, ఉప ఆరోగ్య కేంద్రాలకు వివిధ అనారోగ్య సమస్యలపై వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ ధోత్రే అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో తెలంగాణ వైద్య విధాన పరిషత్ పరిధిలోని ఏరియా ఆసుపత్రి, సామాజిక ఆరోగ్య కేంద్రాలలో ఒప్పంద పద్ధతిన వైద్యులుగా పని చేయుటకు నిర్వహించిన ఇంటర్వ్యూ కార్యక్రమానికి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ శ్రీలక్ష్మి, తెలంగాణ వైద్య విధాన పరిషత్ జిల్లా సమన్వయకర్త అవినాష్, ప్రభుత్వ ఆసుపత్రి పర్యవేక్షకులు అనిల్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఒప్పంద పద్ధతిన ఎంపికైన వైద్యులు ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన, వేగవంతమైన వైద్య సేవలు అందించాలని తెలిపారు. భౌగోళికంగా జిల్లా పరిధి ఎక్కువగా ఉన్నందున మారుమూల ప్రాంతాలలోని ఆరోగ్య కేంద్రాలలో వైద్య సేవలు అందించాలని, ప్రజలతో మర్యాదగా మెలుగుతూ విధుల పట్ల సమయపాలన పాటించాలని తెలిపారు. ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సరైన వైద్య సేవలను అందించి ప్రజల అభిమానాన్ని పొందాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈపి ఆపరేటర్ల పదోన్నతుల కోసం పరీక్షలు

**బెల్లంపల్లి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**

బెల్లంపల్లి ఏరియా ఖైరిగుర ఓసి వద్ద బెల్లంపల్లి రీజియన్ శ్రీరాంపూర్, బెల్లంపల్లి, మందమర్రి పరిధిలో ఈపి ఆపరేటర్ పదోన్నతుల కోసం



బుధవారం అధికారులు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించారు. డి గ్రేడ్ నుండి సి గ్రేడ్ పదోన్నతి కోసం 09 మంది, సి గ్రేడ్ నుండి బి గ్రేడ్ పదోన్నతి కోసం 38 మంది ఈపీ ఆపరేటర్లు పరీక్షలకు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో సెలెక్షన్ కమిటీ చైర్మన్ ఎస్ఓ టు జిఎం కె. రాజమల్లు, కార్పోరేట్ మెంబర్ గా డీజిఎం పర్సనల్ శ్రీరాంపూర్ ఏరియా అనిల్ కుమార్, ప్రాజెక్ట్ ఇంజినీర్ వీరన్న పర్సనల్ హెచ్ఓడి మండల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ను కలిసిన ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్

**కడెం, నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

ఇటీవల జల సంచయ్ భాగిదారీ అవార్డును న్యూ డిల్లీలో కేంద్ర మంత్రి సిఆర్ పాటిల్ చేతుల మీదుగా నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అందుకున్న విషయం తెలిసిందే, అయితే గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగెల భూషణ్ మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఇందులో ఆయన వెంట పాక్స్ చైర్మన్ రమేష్ రావు,గోళ్ల వెంకటేష్,గుండా నరేష్‌లు పాల్గొన్నారు.

## ఉస్మానియాలో జరుగు పూలే వర్ధంతి పోస్టర్ ఆవిష్కరణ

**బెల్లంపల్లి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**

ఈ నెల 28న బిసి విద్యార్థి జెఏసి ఆధ్వర్యంలో ఉస్మానియాలో జరుగు భారతదేశ సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతోభాపూలే 135 వ వర్ధంతి సభ పోస్టర్‌ను నిజాం కాలేజీలో ఆవష్కరించడం జరిగింది. కార్యక్రమంలో జెఎసి అధ్యక్షుడు చెరాల వంశి, అధికార ప్రతినిధి నూకల మధు యాదవ్ మాట్లాడుతూ దేశ సామాజిక రంగాల్లో సమూల మార్పులకు పునాదులు వేసిన మహనీయులు పూలే అన్నారు. విద్య, వివేకం, అధికారం లేకపోవడం వలనే శూద్రులు కొన్ని శతాబ్దాలుగా అణగారిన వర్గాలుగ ఉంటున్నరనే జ్ఞానాన్ని అందించిన వారు పూలే అన్నారు. అటువంటి మహనీయులను వారి ఆశయాలను స్మరించుకుంటూ వారి దారిలో నడవడం ప్రస్తుత తరాల బాధ్యత అని,దీనిలో భాగంగా ఈ నెల 28న ఆర్ట్స్ కాలేజీలో ఏర్పాటు చేసిన పూలే వర్ధంతి సభను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నిజాం కాలేజ్ అసిస్టెంట్ ప్రొ.వెంకటేష్వర్లు, విద్యార్థి సంఘాల నాయకులు దార సతీష్, సతీష్ యాదవ్, రమావత్ చంటి, బట్ట నిఖిల్, స్వామి, శశాంక్, వరప్రసాద్, గణేష్ గౌడ్, అఖిల్, అజయ్ తథితరలు పాల్గొన్నారు.



# గ్రంధాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## - జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి



**ఆసిఫాబాద్ ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :**

గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, పాఠకులు,విద్యార్థులు,పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు అవసరమైన విజ్ఞానం గ్రంథాలయాలలో లభిస్తుందని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని జిల్లా కేంద్ర




గ్రంథాలయ శాఖలో నిర్వహించిన 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు కార్యక్రమానికి సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు పాల్వాయి హరీష్ బాబు తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని, మన అందరికీ అవసరమైన విజ్ఞానం లభిస్తుందని తెలిపారు. గ్రంథాలయాలలో పాఠకుల కొరకు, పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థుల కొరకు చరిత్రకు సంబంధించిన పుస్తకాలు, దినపత్రికలు అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. పోటీ పరీక్షల అభ్యర్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరిగిందని తెలిపారు.

సిర్పూర్ నియోజకవర్గ శాసనసభ్యులు మాట్లాడుతూ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పాఠకుల కోసం మౌలిక వసతులు కల్పించడం జరిగిందని, పాఠకులు, యువత గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.అనంతరం జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా నిర్వహించిన వివిధ పోటీలలో గెలిచిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు అలీబిన్ అహ్మద్, మాజీ జెడ్ పి టి సి అరిగెల నాగేశ్వర్ రావు, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి సరిత, పట్టణ ప్రముఖులు, పాఠకులు పాల్గొన్నారు.

## గ్రూప్ 2 కొలువు సాధించిన ఉద్యోగిని సన్మానించిన జిఎం

**బెల్లంపల్లి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**



సింగరేణి ఉద్యోగం చేస్తూ పట్టుదలతో గ్రూప్ 2 కొలువు సాధించిన ఉద్యోగిని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఎం. విజయ భాస్కర్ రెడ్డి గురువారం గోలేటి జనరల్ మేనేజర్ కార్యాలయం ఆవరణలో సన్మానించారు. జిఎం కార్యాలయం ఎన్విరాన్మెంట్ విభాగంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న చీర్ల సురేష్ రెడ్డి ఉప తహసిల్దార్ గా కొలువు సాధించారు. పట్టుదలతో చదివి గ్రూప్ 2 సాధించినందుకు జిఎం శాలువాతో సన్మానించి అభినందించారు. అలాగే నిరుద్యోగ యువత గోలేటి లో సింగరేణి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న గ్రంధాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిఎం కోరారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (ఐఈడీ) ఉజ్వల్ కుమార్ బెహరా, డిజిఎం (సివిల్) ఎస్కే మదీనా బాషా, పర్సనల్ డిపార్ట్మెంట్ హెచ్ఓడి ఎం. శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ అధికారి హారీష్, సీనియర్ పర్సనల్ అధికారి డి ప్రశాంత్, పిఇ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పొనకల్ సింగిల్ విండో చైర్మన్ కు పురస్కారం

**జన్నారం, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :** 72వ ఆల్ ఇండియా కో ఆపరేటివ్ సహకార సంఘం వారోత్సవాల కార్యక్రమంలో భాగంగా గురువారం జన్నారం మండలం పొనకల్ సహకార సంఘం చైర్మన్ అల్లం రవి, సిఈఓ రాజన్నలు పురస్కారాన్ని అందుకున్నారు. అల్లం రవి ఉత్తమ అవార్డును తెలంగాణ సహకార సంఘం యూనియన్ హైదరాబాద్ డిసిఓ సంజీవరెడ్డి, ప్రిన్సిపల్ బుక్య వెంకన్న, డిసిసిబి చైర్మన్ అన్నపూర్ణ ల



చేతులమీదుగా అందుకోవడం జన్నారం మండలానికి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న అల్లం రవిని పైన పేర్కొన్న వారు మెమెంటో ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## చేప పిల్లల పంపిణీ

**కాసిపేట, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :** కాసిపేట మండల కేంద్రంలో వివిధ గ్రామ పంచాయతీల పరిధిలో ఉన్న మత్స్యకారులకు తెలంగాణా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాలతో



ఉచిత చేప పిల్లల పంపిణీ చేసినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆత్మ చైర్మన్ రౌతు సతయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుల చేతుల మీదుగా మత్స్యకారులకు చేప పిల్లలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు మేఘన,ఉదయ్, అన్నపూర్ణ,సౌందర్య ఫిషరి అస్సిటెంట్ నీల, నాయకులు మైదం రమేష్,గోలేటి స్వామి, సిరాజ్ ఖాన్,జాడి శంకర్,షారూఖ్,తోడేటి ప్రశాంత్, రాజేష్,మెరుగు శ్రీనివాస్,బాకీ నరేష్,బొగ్గుల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతో పాటు

## ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా

**ఆదిలాబాద్,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్**

విద్యార్థులు చదువుతో పాటు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సూచించారు. బాలల దినోత్సవ వారోత్సవాల సందర్భంగా గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆశ్రమ పాఠశాల, భుక్తాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమానికి కలెక్టర్ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యార్థుల్లో ఆరోగ్యంపై అవగాహన అవసరమని, తినే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవడం వంటి చిన్న అలవాట్లు కూడా పెద్ద మార్పులు తీసుకొస్తాయని







పేర్కొన్నారు. ఈ నెల 14 నుంచి 20 వరకు బాలల దినోత్సవ వారోత్సవాలు నిర్వహించామని వివరించారు. గతంలో రాగి, జొన్న వంటి పౌష్టికాహారాన్ని పెద్దవాళ్లు ఎక్కువ తీసుకునేవారని, ప్రస్తుతం పిల్లల్లో పోషకాహార లోపం పెరుగుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అమ్మాయిల్లో పీరియడ్స్ కారణంగా అనీమియా ఎక్కువగా కనిపిస్తోందని, ఇందుకు ఐరన్ మాత్రలను ప్రభుత్వం అందిస్తున్నదని చెప్పారు. పాఠశాల మెనూ లో తప్పనిసరిగా పౌష్టికాహారాన్ని చేర్చాలని సూచించారు. మన సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఇంగ్లీష్ నేర్చుకోవడంలో పిల్లలు ముందుకు రావాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సందేహాలను ఉపాధ్యాయులను అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. మంచి ర్యాంకులను సాధించేందుకు క్రమశిక్షణతో చదవాలని సూచించారు. సోషల్ మీడియా దూరం పాటించి, మొబైల్ వినియోగాన్ని తగ్గించాలని విద్యార్థులకు సూచనలు ఇచ్చారు. పాఠశాలల్లో కంప్లైంట్ బాక్స్ ఏర్పాటు చేయాలని, సైబర్ క్రైమ్‌ల నుంచి జాగ్రత్త వహించాలని హెచ్చరించారు. వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవొద్దని, ఇలాంటి ప్రయత్నాలు జరిగితే వెంటనే తల్లిదండ్రులకు సమాచారమివ్వాలని చెప్పారు.

అనంతరం ప్రశంస పత్రాలను విద్యార్థులకు అందజేశారు. బాల్య వివాహాల నిర్మూలనపై కలెక్టర్ విద్యార్థుల నుండి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం సంతకాల సేకరణ బోర్డుపై సంతకం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, డీసీపీఓ రాజేంద్రప్రసాద్, సిడబ్ల్యూసి. ప్రతినిధులు వెంకటస్వామి, ప్రధానోపాధ్యాయులు సమీర్, సెక్టోరల్ అధికారి ప్రత్యూష, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మండల సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన మున్నూరు కాపు సంఘం నాయకులు

**జన్నారం, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :**

మండలంలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం ఉట్నూర్ క్యాంపు కార్యాలయంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ ను



కలిసి మండల మున్నూరు కాపు సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. జన్నారంలో సెంట్రల్ లైటింగ్, మురుగు కాలువల నిర్మాణం, డివైడర్ తోపాటు బాదంపల్లి వెళ్లే దారిలో ప్రమాద స్థితిలో ఉన్న కల్వర్టు తొలగించి పూర్తిస్థాయి బ్రిడ్జిని నిర్మించాలని, అదేవిధంగా మహమ్మదాబాద్, రోటి గూడ గ్రామాల మధ్య ఉన్న రోడ్డుపై బ్రిడ్జి నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ సానుకూలంగా స్పందించారని మండల కాపు సంఘం అధ్యక్షులు కాశెట్టి లక్ష్మణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కు పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సన్మానించారు. వినతి పత్రం అందజేసిన వారిలో పట్టణ అధ్యక్షులు లెక్కల మల్లయ్య, బొడ్డు రామన్న, అనుముల శ్రీనివాస్, దాసరి శ్రీనివాస్, కస్తూరి భూమన్న, పూదరి నర్సయ్య అప్పల జలపతి, చంద్రమోహన్ తదితరులు ఉన్నారు.

## మిషన్ భగీరథ నీటిపై ప్రజలకు అవగాహన కల్పించిన అధికారులు

**జన్నారం, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలంలోని హాస్టల్ తండా, బంగారు తండా అలాగే కలమడుగు పంచాయతీ పరిధిలో గల గొండుగూడ లను గురువారం మిషన్



భగీరథ సూపరింటెండెంట్ ఇంజనీర్ రవీందర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశం లు పర్యటించారు. గ్రామాల ప్రజలతో మిషన్ భగీరథ నీటీ గురించి అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీటిలో ఎలాంటి కలుషితం వుండదని, ఆ నీటినే తాగాలని కోరారు. ఏ సమస్యలున్న స్థానిక అధికారుల దృష్టికి తీసుకు వస్తే వెంటనే పరిష్కరిస్తామన్నారు. వారి వెంట స్థానిక ఏఈ నందన్ వర్మ, సిబ్బంది ఉన్నారు.

## అన్నదాన కార్యక్రమం

**భీమిని,సూర్య మేజర్ న్యూస్:**

భీమిని మండల కేంద్రంలో ప్రతి గురువారం వార సంతలో శ్రీరామ సేవా



సమితి మరియు భీమిని మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం 142వ వారానికి చేరుకుంది. ఈ వారం అన్న దాన కార్యక్రమంలో శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్, భీమిని మాజీ ఎంపీపీ రాజేశ్వరి, సత్య గౌడ్, పోచుమేర, శ్రీకాంత్, అంజి, కొరాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో పూజారికి గాయాలు

**జన్నారం, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :**

జన్నారం మండలం పైడిపల్లి గుండు హనుమాన్ టెంపుల్ వద్ద గురువారం మధ్యాహ్నం జరిగిన రోడ్డు ప్రమాదంలో కేతేశ్వర కంకలమ్మా శివాలయం ఆలయ పూజారి రేగుంట భూమయ్య కు తీవ్ర గాయాలయ్యాయి. జన్నారం నుంచి బైకుపై లక్షట్ పేట మండలం ఇటిక్యాల కు వెళుతుండగా ప్రమాదవశాత్తు బైకు అదుపుతప్పి కింద పడిపోవడంతో తలకు, కాళ్లకు, చేతులకు తీవ్ర గాయాలు కాగా సమాచారం అందుకున్న 108 సిబ్బంది అక్కడికి చేరుకొని చికిత్స నిమిత్తం హుటాహుటినా లక్షట్ పేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

### కలెక్టర్ రాజర్షిషాని

## మర్యాదపూర్వకంగా కలిసి

### అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఆడే గజేందర్

**నేరేడిగొండ,నవంబర్20,సూర్య మేజర్ న్యూస్ :**

కలెక్టర్ రాజర్షిషా ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి శుభాకాంక్షలు తెలిపిన ఆడే గజేందర్. అదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషాని



బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి ఆడే గజేందర్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. జిల్లాలో జన సంరక్షణ కార్యక్రమాలను కలెక్టర్ విజయవంతంగా అమలు చేసినందుకు గుర్తింపు అదిలాబాద్ జిల్లా సౌత్ జోన్ లో మొదటి స్థానం సాధించింది. ఢిల్లీలో మంగళవారం విజ్ఞాన్ భవన్ లో జరిగిన కార్యక్రమంలో ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షిషా కు రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము చేతుల మీదుగా పురస్కారం అందుకున్నందున జిల్లాకు లభించిన ఈ జాతీయ స్థాయి గుర్తింపు పట్ల ఆయన క్యాంప్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజర్షిషాని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించి కలెక్టర్ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## తహసిల్దార్ కు వినతి పత్రం ఇచ్చిన: ఆర్టిఐ

**కాగజ్ నగర్ , నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్‌నగర్ మండలంలో కుల, నివాస, ఆదాయం వంటి ప్రభుత్వ ధృవపత్రాల జారీకి ఆలస్యం అవుతున్నందున విద్యార్థులు, ఉద్యోగార్థులు, లబ్ధిదారులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్టీఐ మండల సభ్యులు తహశీల్దార్ మధుకర్‌కు గురువారం సమాచార హక్కు రక్షణ చట్టం 2005 సొసైటీ కాగజ్‌నగర్ మండల అధ్యక్షులు కడారి శ్రీనివాస్, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగరి ప్రవీణ్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరంఆర్టీఐ సభ్యులు మాట్లాడుతూ ప్రజలకు స్పష్టమైన సమాచారం అందుబాటులో ఉండేలా తహశీల్దార్ కార్యాలయంలో సమాచార బోర్డులు ఏర్పాటు చేయాలని, ధృవపత్రాల కోసం అవసరమైన పత్రాలు, ఫీజులు, సమయాలు, అధికారుల వివరాలు వంటి అంశాలను స్పష్టంగా ప్రదర్శించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా ధృవపత్రాల జారీ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు అప్లికేషన్ స్థితిని ప్రజలు సులభంగా తెలుసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. పెండింగ్ ఫైళ్లను త్వరితగతిన పరిష్కరించి సాధారణ ప్రజలకు సేవలు సకాలంలో అందేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. వినతిపత్రాన్ని స్వీకరించిన తహసిల్దార్ మధుకర్, ధృవపత్రాల జారీ ప్రక్రియను సమీక్షించి వేగవంతం చేయడానికి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఫీల్డ్ వెరిఫికేషన్, అప్లికేషన్ పరిశీలన, సిబ్బందితో సమన్వయం వంటి అంశాల్లో మెరుగుదల చేపడతామని అలాగే ప్రజలకు ఉపయోగపడే విధమైన పూర్తి సమాచార బోర్డ్ లను అతి త్వరలోనే ఏర్పాట్లు చేస్తాము అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సముద్రాల దామోదర్, కోశాధికారి మద్దెల సురేష్, ప్రచార కార్యదర్శి ఆకాష్ పాల్గొన్నారు.



# బొగ్గు నాణ్యత సంతృప్తిలో

## మందమర్రి ఏరియాకు మూడోవ స్థానం
## - ఘనంగా బొగ్గు నాణ్యత వారోత్సవాలు

**మందమర్రి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

బొగ్గు నాణ్యత వారోత్సవాలను పురస్కరించుకుని సింగరేణి వ్యాప్తంగా నిర్వహించిన బొగ్గు నాణ్యత సంతృప్తి (గ్రేడ్ సాటిస్ఫాక్షన్) లో మందమర్రి ఏరియా 71.33 శాతం సాధించి మూడవ స్థానంలో నిలిచింది. ఈ సందర్భంగా బుధవారం హైదరాబాదు ప్రధాన కార్యాలయంలో జరిగిన వాలెడిక్టరీ ఫంక్షన్‌లో మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ ఎన్ రాధాకృష్ణ, క్వాలిటీ మేనేజర్ బి ప్రదీప్ కుమార్ లు సింగరేణి సి ఎండీ బలరాం చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. ఈ పురస్కారం క్వాలిటీ డిపార్ట్మెంట్‌కి వన్నె తెచ్చిందని హర్షం వ్యక్తం చేస్తూ.. ఈ విజయానికి కారకులైన జనరల్ మేనేజర్ రాధాకృష్ణ కు క్వాలిటీ డిపార్ట్మెంట్ ఉద్యోగులు కృతజ్ఞతలు తెలిపారు.

## కుటుంబాన్ని పరామర్శించిన బలరాం జాదవ్.

**నేరడిగొండ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్.**

బోథ్ మండలానికి చెందిన రాయిపల్లి సంతోష్, సతీష్, యొక్క తండ్రి రాయిపల్లి ప్రకాష్ మరణించారని వార్త తెలుసుకున్న రాష్ట్ర అధ్యాపకుల సంఘం ప్రధాన కార్యదర్శి బలరాం జాదవ్ వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. వారి కుటుంబ సభ్యులకు బలరాం జాదవ్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ పరామర్శాల్లో బలరాం జాదవ్ వెంట మిత్రులు తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను పరిశీలించిన హౌసింగ్ డిఈ

**మందమర్రి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

ప్రభుత్వం గృహరహిత పేదల సంక్షేమార్థం అందిస్తున్న హౌసింగ్ పథకం కింద మంజూరై మండలంలోని వివిధ గ్రామాల్లో నిర్మాణం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను హౌసింగ్ డిఈ మునీందర్ పరిశీలించారు. మండలంలోని చిర్రకుంట గ్రామంలో చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను గురువారం మండల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గండె రామచందర్ తో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలతో ప్రతిష్టాత్మకంగా నూతన పథకం అమలు చేసి ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ది దారులు ఇంటి నిర్మాణంలో నాణ్యతను కాపాడుతూ, నిర్దేశిత కాలంలో నిర్మాణం పూర్తి చేసుకుని, ప్రభుత్వం ఇచ్చే బిల్లులు పొందాలని లబ్దిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ జ్యోత్స్న, పంచాయతీ కార్యదర్శి రమేష్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కామెర బాలయ్య, లబ్దిదారులు పాల్గొన్నారు.

# బాలబాలికల బాస్కెట్ బాల్

## జిల్లా జోనల్ స్థాయి ఎంపిక పోటీలు

**రామకృష్ణాపూర్, నవంబర్ 19, సూర్య మేజర్ న్యూస్**

మంచిర్యాల జిల్లా ఎస్ జి ఎఫ్ ఆధ్వర్యంలో జిల్లా ఒలింపిక్ అసోసియేషన్ సౌజన్యం తో అండర్ -17, అండర్ 14 బాలబాలికలకు బాస్కెట్ బాల్ జిల్లా జోనల్ స్థాయి ఎంపిక పోటీలు రామకృష్ణాపూర్ లోని స్థానిక ఠాగూర్ స్టేడియం ఎవరు నిర్వహించడం జరిగింది. ఈ పోటీల కు జిల్లా ఉమ్మడి జిల్లా నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, క్యాతనపల్లి మున్సిపల్ కమీషనర్ జి రాజు, ఉమ్మడి జిల్లా ఒలింపిక్ సెక్రటరీ పి రఘునాథ్ రెడ్డి, మంచిర్యాల ఎస్ జి ఎఫ్ సెక్రటరీ ఎం డి. యాకూబ్ వ్యాయామ ఉపాధ్యాయ సంఘం (పిఈటిఏటిఎస్) సెక్రటరీ బెల్లం శ్రీనివాస్ వ్యాయామ ఉపాధ్యాయులు దుబ్బ శ్రీనివాస్, విజయ్, వహీదా బేగం, సంతోష్, మల్లికా,జిల్లా నలుమూలల నుండి పి ఈ టీ/ పి డి మిత్రులు పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి.. పేదలకు పెన్నిధి

## - కుంరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్

**తిర్యాణి, సూర్య మేజర్ న్యూస్**

సి ఎం సహాయ నిధి పేదలకు పెన్నిధని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్ అన్నారు.తిర్యాని మండలంలోని తిర్యాణి గ్రామానికి చెందిన నల్లూరి గణేష్,కు 60,000 రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను గురువారం వారి నివాసంలో గణేష్ కు అందజేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యం పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.బాధితుడు గణేష్ మాట్లాడుతూ వైద్య సహాయం కోసం సీఎం రేవంత్ రెడ్డి అందించిన నిధులు తమకు అందేలా కృషి చేసిన జిల్లా నాయకులు జువ్వాజీ అనిల్ గౌడ్,కు మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో దురిశెట్టి సతీష్ నాగపురి కరుణాకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లు అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే 'రణరంగమే'

## - బీసీ సమాజ్ ఆధ్వర్యంలో చాయ్ పే చర్చ కార్యక్రమం
## - బిసి సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్

**మందమర్రి, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్.**

రాజ్యాంగబద్ధంగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహిస్తే బీసీ జేఏసీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వంపై సామాజిక రణరంగం సృష్టిస్తామని బీసీ సమాజ్ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు నరేడ్ల శ్రీనివాస్ స్పష్టం చేశారు. పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో బీసీ రిజర్వేషన్లు, హక్కులు అనే అంశం పై బీసీ సమాజ్ ఆధ్వర్యంలో గురువారం చాయ్ పే చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేడ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం కామారెడ్డి డిక్లరేషన్ అనుసరించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం బీసీ రిజర్వేషన్ బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెట్టి రాజ్యాంగ సవరణ చేసి 42 శాతం రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలని కోరారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చినప్పటి నుండి నేటి వరకు 130 సార్లు రాజ్యాంగ సవరణలు చేశారని, ఏ ఉద్యమం లేకుండానే అగ్రకులాలకు భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 103 ను ఐదు రోజుల్లో సవరణ చేసి 10 శాతం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు కల్పించిన కేంద్ర ప్రభుత్వం 40 సంవత్సరాలుగా బీసీలకు విద్య ఉద్యోగ స్థానిక సంస్థలు చట్టసభలలో రిజర్వేషన్ లను కల్పించాలని ఉద్యమాలు చేస్తున్న బీసీలకు ప్రజాస్వామ్య బద్ధంగా వాటా ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీల న్యాయమైన డిమాండ్ లను గుర్తించి 42 శాతం రిజర్వేషన్ల పై రాజ్యాంగ సవరణ చేసి కేంద్ర ప్రభుత్వం బీసీల పక్షాన నిలబడాలన్నారు. లేని పక్షంలో రానున్న రోజుల్లో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు




నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ సలేంద్ర సత్యనారాయణ, మైనార్టీ నాయకులు ఎండి అబ్బాస్, సగర సంఘం జిల్లా అధ్యక్షులు బర్ల సదానందం, పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షులు చిలగాని సుదర్శన్, బిసి నాయకులు ఒజ్జ సాగర్ బాబు, దూడపాక రాజేందర్, శనిగారపు జనార్దన్, బిసి సమాజ్ నాయకులు వెన్నంపల్లి రవీందర్, అంకం సాగర్, శీలం మహేందర్, డాక్టర్ పోషం, కంది తిరుపతి, నస్పూరి తిరుపతి, పిల్లి మల్లేష్, బర్ల శేఖర్, బీసీ కుల సంఘాల నాయకులు, స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

## కులం పేరుతో దూషించినందుకు ఆరునెలలు జైలు, జరిమానా

**కాగజ్నగర్, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్:**

కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలోని కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక వ్యక్తిని కులం పేరుతో దూషించిన కేసులో నిందితుడికి 6 నెలల జైలు శిక్ష మరియు 2500 రూపాయల జరిమానా విధించినట్లు ఎస్సీ, ఎస్టీ కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి ఆదిలాబాద్, కుమార్ వివేక్ తీర్పు విలువరించినట్లు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ తెలిపారు.కాగజ్నగర్ రూరల్ మండలం బట్టుపల్లి గ్రామంలో 01/03/2020 తేదీన జరిగిన ఘటనలో, కుటుంబ వేడుక జరుగుతున్న సమయంలో అదే గ్రామానికి చెందిన బొమ్మెళ్లి శ్రీనివాస్ అనే వ్యక్తి అక్కడికి వచ్చి బాధితుణ్ణి కులం పేరుతో దూషించాడు. బాధితుడు చేసిన ఫిర్యాదు మేరకు కాగజ్నగర్ రూరల్ పోలీస్ స్టేషన్ లో అప్పటి ఎస్.ఐ రాజ్‌కుమార్ కేసు నమోదు చేశారు.ఈ కేసు విచారణను డీఎస్పీ బి. లక్ష్మీనారాయణ స్వామి ఛార్జ్ షీట్ దాఖలు చేయగా, కోర్టు లైజనింగ్ అధికారి ఏఎస్ఐ ఈశ్వర్ సింగ్ సాక్షులను హాజరు పరిచారు. తదుపరి పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎం.రమణా రెడ్డి సాక్షులను విచారించి నేరాన్ని ధృవీకరించారు.విచారణలో నేరం రుజువుకావడంతో ఎస్సీ అండ్ ఎస్టీ ప్రత్యేక కోర్టు ప్రధాన న్యాయమూర్తి కుమార్ వివేక్, నిందితుడు బొమ్మెళ్లి శ్రీనివాస్‌కు ఆరు నెలల జైలు శిక్ష మరియు రూ.2,500 జరిమానా విధిస్తూ తీర్పు వెల్లడించారు.బాధితునికి న్యాయం జరిగేలా కృషి చేసిన ఇన్వెస్టిగేషన్ అధికారులు, కోర్టు లైజనింగ్ అధికారులను జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ అభినందించారు. ఇటువంటి సంఘటనల్లో బాధితులు ఎలాంటి భయం లేకుండా వెంటనే ఫిర్యాదు చేయాలి అని పేర్కొన్నారు.

## కాగజ్‌నగర్లో డ్రైనేజీ లను పరిశీలించిన సబ్ కలెక్టర్.

**కాగజ్నగర్, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :**

కాగజ్‌నగర్ పట్టణంలోని మేయిన్ మార్కెట్‌లో పలు దుకాణాల ముందు రోడ్డుపై నీరు నిల్వ ఉండటం వల్ల దుకాణ యజమానులు, వినియోగదారులు, పట్టణ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నిలిచిన నీటిలో జారి పడి పలువురు గాయాలపాలయ్యారని వ్యాపారులు తెలిపారు. ఈ మేరకు పలుమార్లు మున్సిపల్ కమిషనర్‌కు సమస్యను తెలియజేసినా ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో, బుధవారం మార్కెట్ వ్యాపారస్తులు సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాకు వినతిపత్రాన్ని అందజేశారు.ఈ నేపథ్యంలో గురువారం ఉదయం సబ్ కలెక్టర్ మార్కెట్ ప్రాంతంలోని సమస్యాత్మక ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. అనంతరం త్వరలోనే డ్రైనేజ్, కల్వర్ట్ నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించనున్నట్లు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ. రాజేందర్, మున్సిపల్ సిబ్బంది, మార్కెట్ వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ఎస్ జీ ఎఫ్ లో కార్మల్ విద్యార్థి ప్రతిభ

**మంచిర్యాల, నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్ ఫెడరేషన్, హైదరాబాద్ లో జరిగిన అండర్ -19 రాష్ట్ర స్థాయి ఆటల పోటీలో మంచిర్యాల కార్మల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రదర్శన చూపినట్టు స్కూల్ నిర్వాహకులు తెలిపారు.కార్మల్ స్కూల్ కి చెందిన సాయి సిద్దార్థ్ 400 మీటర్ల హర్డిల్ రన్నింగ్,400 రిలే రన్నింగ్ లో కాంస్య పతకం సాధించినందుకు గాను ప్రిన్సిపాల్ సిస్టర్ స్వరూప, వైస్ ప్రిన్సిపాల్ సిస్టర్ సెమా,సిస్టర్ సోఫీ పి ఈ టీ లు అభినందనలు తెలిపారు.



# చెక్కులు పంచిన ఎమ్మెల్యే

**సిర్పూర్ టి,నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్ :**

సిర్పూర్(టి) మండల పరిధిలోని కళ్యాణలక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. సిర్పూర్ (టి) మండలంలోని రైతు వేదికలో ఈ రోజు గురువారం 23 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన సిర్పూర్ శాసనసభ్యులు డా.పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆడపిల్ల పెళ్లి చేసే కోసం ప్రభుత్వం లాంఛనంగా ఇస్తున్న ఈ మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఆసిఫాబాద్ నుండి మాకుడి వరకు డబల్ బీటీ రోడ్డు, అచ్చెల్లి నుండి ఆరేగూడ వరకు బీటీ రోడ్డు మంజూరు అయ్యాయని త్వరలోనే పనులు ప్రారంభిస్తామని తెలిపారు. రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ ని కలిసి సిర్పూర్(టి) రైల్వే స్టేషన్ కు సంబంధించి పలు అభివృద్ధి పనుల గురించి వివరించానని,దక్షిణ్ ఎక్స్ ప్రెస్, బల్లార్షా ఎక్స్ప్రెస్ లకు సిర్పూర్ టౌన్ లో అదనపు స్టాపేజ్ మరియు భాగ్యనగర్ ఎక్స్ ప్రెస్ సిర్పూర్ వరకు పొడిగించాలని కోరడం జరిగిందని తెలిపారు.ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో రహీముద్దీన్, ఎంపీడీఓ సత్యనారాయణ, ఆర్ఐ ప్రవీణ్, జూనియర్ అసిస్టెంట్లు వేణు, సాయి, భాజపా మండల అధ్యక్షులు లావణ్య, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య పనులు పరిశీలన

**కాసిపేట, నవంబర్ 20, సూర్య మేజర్ న్యూస్ :**

బెల్లంపల్లి డివిజనల్ పంచాయతీ అధికారి సతీష్ కుమార్ గురువారం కాసిపేట గ్రామపంచాయతీని తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా గ్రామపంచాయతీలోని పారిశుధ్య పనులను, గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. 100శాతం ఇంటి పన్నులు ఈ నెల 25 వ తేదీ లోపు వసూలు చేసి పంచాయతీ పద్దుల్లో జమచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి షేక్ సఫ్దర్ అలీ, పంచాయతీ కార్యదర్శి శ్రీధర్, గ్రామ పంచాయతి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాల పరిశీలన

**కాసిపేట, నవంబర్ 20,సూర్య మేజర్ న్యూస్**

కాసిపేట మండలంలోని రేగుల గూడ ఆశ్రమ పాఠశాలను మండల ప్రత్యేక అధికారి పురుషోత్తం ఆకస్మిక తనిఖీ చేశారు. తనిఖీలో భాగంగా హాస్టల్‌లోని వసతులను, వంట సామాగ్రిని, హాస్టల్ పరిసరాలను పరిశీలించి తగు సూచనలు చేశారు.

## గజేందర్ ని కలిసిన నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు

**నేరడిగొండ నవంబర్ 20 సూర్య మేజర్ న్యూస్.**

మండలంలోని నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు ఆడే గజేందర్ మర్యాదపూర్వక కలిశారు మర్యాదపూర్వక కలిసారు. నాయి బ్రాహ్మణులు పలు సమస్యలను ఆడే గజేందర్ దృష్టికి తీసుకువెళ్లారు. నాయి బ్రాహ్మణ సంఘ భవన నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. వెంటనే ఆడే గజేందర్ సంఘ భవన నిర్మాణానికి ఐదు లక్షల నిధులు మంజూరు చేయిస్తానని, అలాగే సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని నాయి బ్రాహ్మణులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల నాయి బ్రాహ్మణ సంఘ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.